# మూడు ముక్కలు

రచన:
శ్రీ యన్నంరెడ్డి వెంకటరెడ్డి.

మ్యాట్నీ వదలడానికి యింకా గంట పైముంది.

అప్పుడే టిక్కెట్ల కోసం నిలబడ్డారు-కళాభిమానులు!

నేనూ రెండు రూపాయల క్యూలో నిలబడ్డాను. కొంత సేపటికి కాళ్ళు నొప్పులు పుట్టాయి. రెండు టిక్కెట్ల వరకూ యిస్తారని ముందతనికి డబ్బులిచ్చి బయట పడి తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాను.

అప్పుడే ఒక వ్యక్తి-రెండు మూరల పట్టా పరచి దాని మీద మూడు ముక్కలుంచేడు.

"ఆఁ......చూడండి సార్! ఇవి మూడు ముక్కలు. రెండు ముక్కలు ఖాళీగా వుంటాయి సార్, ఇది మూడో ముక్క దీని మీద లక్ష్మీ బొమ్మ వుంటుందిసార్, దీని మీద డబ్బు కాస్తే అంతకంతొస్తాది సార్, ఇందులో మోసం దగా లేదు రండీ సార్-రండి..." అంటూ మూడు ముక్కల్ని ముచ్చటగా చేతితో ఆ పట్టాపై కలుపుతూ అటూ, యిటూ పెడ్తున్నాడు.

ఐదారుగురు పోగయ్యేరు.

నేను గమనిస్తూ-వుండి పోయేను.

చెప్తే వినటం తప్పించి నేనెప్పుడూ చూడ లేదు!

అందరూ రూపాయి రెండులు వేస్తోన్నారు.

మూడు ముక్కలు ముచ్చటను చూసేను.

రెండు ముక్కలను కళ్ళకు కనపడేలా చూపించి మూడో ముక్కని పట్టాచిర వేసేడు.

నా మనసు వాటి మీద లగ్నమయివుంది.

చివరి ముక్క మీద వేద్దామన్నంతలో ముక్క తిప్పేసేడు.

ఆశ్చర్యం! నేను అనుకున్న ముక్కే!

పసిగట్టేను!

మళ్ళీ కలిపేడు రెండు ముక్కలూ చూపించేడు. ఈ సారి మధ్యన లక్ష్మీబొమ్మ ముక్క పడేలా వేసేడు వేద్దామని పావలా వేసేను.

"పావలా లేదుసార్ రూపాయి దగ్గర్నుంచి వందరూపాయల దాకా ఎంతైనా కాసుకోండి సార్..."

ఎందుకులే అనుకున్నాను.

ఆశ్చర్యం! మళ్ళీ నేననుకున్న దే లక్ష్మీబొమ్మ ముక్క.

కిటుకు తెలిసిందనుకున్నాను.

ముక్కలు మళ్ళీ వేసేడు.

ఒకరూపాయి వేసా...!

తిప్పేడు. అదే లక్ష్మీబొమ్మ ముక్క.

రూపాయికి రూపాయి వచ్చింది. ఆశ్చర్యం వేసిందినాకు!

క్షణంలో రూపాయి సంపాదించినందుకు!!

మళ్ళీ ముక్కలు కలిపాడు. మళ్ళీ రూపాయి వేసా, నా అంచనా తప్పుకాలేదు అసలు తప్పెందు కవుతుంది? స్పష్టంగా చూపించి వాడు వేస్తోంటే పొరపాటు పట్టానికి నాకేమన్నా గుడ్డా?

మళ్ళీ ముక్కలు చూపించి వేసాడు. రూపాయి వేసా, ముక్కలు తిప్పేడు నాకళ్ళను నేనే నమ్మలేక పోయేను. అంతు తెలియని రహస్యం అయింది నాకు.

మునుపటి కంటే స్పష్టంగా చూస్తే నేగానీ వేయాలనిపించ లేదు.

స్పష్టంగా చూసేను.

బనియన్ల తయారింపులో
మా ప్రత్యేక తయారింపులు

★ గాయత్రి ఫైన్ _ సరైన కొలత
★ విస్‌పా ఫైన్ _ సరైన కొలత
★ T.N.H స్పెషల్ _ సరైన కొలత
★ హాంక్ కాంగ్ _ (రీసైజు)
★ నైలాన్ బనియన్లు (రీసైజు)

TRADE MARK T.N.H

తయారించువారు:
ది నంజప్పా హొజాయిసరీస్ తిరుపూరు_2

ఆంధ్రా మరియు ఒరిస్సా జిల్లాలకు ఏజెంట్లు:
దుర్గా ఏజెన్సీస్ పి. బి. నెం. 84, విశాఖపట్నం.

ఐదు వేసేను.

వాడి జేబులో కెళ్ళింది. నాగుండె దడదడ ఆడింది!

అలా అలా ఏడ్తూ పడుతూ పోయేయి.

వాడి జేబులు బరువు కాగా, నా జేబులు ఖాళీ కాగా, జేవురించిన ముఖంతో బుక్కింగ్‌లోకి నడవగా-అందరూ తన కేసి చూసి హేళనగా నవ్వుతున్నట్టు అనిపించ సాగింది!

పక్కనున్న వాళ్ళందరూ నన్ను మత్తు మాటలతో ఎలా మరపించిందీ గుర్తుకొచ్చింది. వాళ్ళంతా వాడి మనుషులేనని బుక్కింగ్ దగ్గర తను చెప్పేడు.

ఎంత చదివి ఎందుకు!—తను మోస పోయేడు.

ఆశ్చర్యం వేసింది నాకు!

క్షణాల్లో ఎనభై రూపాయలు పోగొట్టుకున్నందుకు!!

"కథాంజలి"లో వెలువడే కథలన్నీ కేవలం కల్పితము. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినది కాదు. రచయితల రచనలకు మేము ఏమాత్రము బాధ్యులు కాదు. —సంపాదకుడు.

"సీతా కల్యాణం"

లండన్ ఫిలిం ఫెస్టివల్‌కు ఎన్నిక

బాపు రూపొందించిన రమణీయం చిత్రకావ్యం "సీతా కల్యాణం" (ఆనందలక్ష్మి ఆర్టుమూవీస్ నిర్మాణం) ఈ ఏడాది లండన్ ఫిలిం ఫెస్టివల్‌లో ప్రదర్శించబడుతుంది. లండన్ ఫిలిం ఫెస్టివల్ ప్రోగ్రామ్స్ డైరెక్టర్ శ్రీ కెన్ వలాపన్, టైమ్స్ లండన్ పత్రిక విమర్శకుడు శ్రీ దేవిడ్ రాబిన్‌సన్, గార్డియన్, కాస్మాపాలిటన్ పత్రికల ఫిలిం విమర్శకుడు శ్రీ డెరెక మాల్కామ్ ఈ చిత్రాన్ని మొన్న ఫిల్మోత్సవంలో ప్రత్యేకంగా చూసి, ముగ్ధులయ్యారు. భారతదేశంలో ఇటువంటి మనోహర చిత్రాలు తీస్తున్నారని మాకిప్పుడే తెలిసిందన్నారు.

శ్రీ బాపు దర్శకత్వం, శ్రీ క. ఎస్. ప్రసాద్ ఛాయాగ్రహణం, శ్రీ రవినగాయచ్ మాయా ఛాయాగ్రహణం ప్రత్యేకించి శ్రీ మహాదేవన్ సమకూర్చిన సంగీతం_పాటలు నేపథ్య సంగీతం ఎంతో మెచ్చుకున్నారు. ఈ చిత్రాన్ని తమదేశంలో ఆంగ్లేయులు పిల్లలూ పెద్దలూకూడా తప్పక ఆసక్తితో చూస్తారని తమకు నమ్మకం వుందన్నారు.

ఈ చిత్ర రచయిత ముళ్ళపూడి వెంకటరమణ.

నిర్మాత: శ్రీ పింజల ఆనందరావు.

కథాంజలి
[చక్కని కథల మాస పత్రిక]
స్థాపితం 1938.

విడి ప్రతి ... 50 పైసలు
సంవత్సర చందా ... రూ. 9-00.
(రెండు ప్రత్యేక సంచికలతో సహా)
నేడే చందాదారలుగా చేరండి.
అన్ని హిగ్గిన్ బాథమ్స్ బుక్ స్టాల్సులో దొరుకును.

Edited and Published by A. N. Raghavachar, No. 6-B, Murugesa Mudali Street, Madras-600001.